ఉత్తమ కార్యకర్తగా ప్రసంసా పత్రం అందుకున్న చంద్రశేఖర్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఉత్తమ కార్యకర్త ప్రసంసా పత్రము టీడీపీ యూనిట్ ఇన్‌ఛార్జి చావా చంద్రశేఖర్ అందుకున్నారు. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్త ప్రసంసా పత్రము అందుకన్నారు. ఈ సందర్భంగా పలువురు చావా చంద్రశేఖర్‌కు అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఎమ్మెల్యే చేతుల మీదుగా మెమొంటో అందుకున్న కాశయ్య

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండల క్లస్టర్ ఇంచార్జిగా పనిచేస్తున్న తెలుగుదేశం నాయకులు మినిగ కాశయ్యకి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదగా తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన మెమొంటోలను కనిగిరి అమరావతి గ్రౌండ్ నందు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా మండల క్లస్టర్ ఇంచార్జ్ కాశయ్య మాట్లాడుతూ టిడిపి పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న ప్రతి వ్యక్తికి తగిన గుర్తింపు లభిస్తుందని పార్టీ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు.

జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాము

విశాలాంధ్ర - బేస్తవారిపేట : జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా బేస్తవారిపేట గ్రామానికి చెందిన ముప్పూరి రామయ్య ఎంపికయ్యారు. ఈ మేరకు జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప జిల్లా అధ్యక్షుడిగా తనను నియమిస్తూ నియామక పత్రాన్ని పంపించినట్లు, వెంటనే బాధ్యతలు తీసుకొని జిల్లా వ్యాప్తంగా పట్టణ, మండల, గ్రామ కమిటీలను ఏర్పాటుచేసి చేనేత కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, కేంద్ర, రాష్ట్ర కమిటీలకు నివేదికలు పంపించి, సంఘం నియమ నిబంధనలు పాటించాలని ఆదేశాలు జారీ చేసినట్లు రాము తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని చేనేతల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు అవ్వారు మల్లికార్జున, రాష్ట్ర అధ్యక్షులు రుషింగప్ప లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలం కేంద్రమైన దోర్నాలలోని శ్రీ రంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు వైద్యులు కాశిరావు ఆధ్వర్యంలో నరసరావు పేట శ్రేయ హాస్పిటల్ మరియు ఐవిఎఫ్ వారు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు హాస్పిటల్ నందు మహిళలకు ఉచితంగా 150 మందికి ఓపీ, స్కానింగ్‌లు మరియు పురుషులకు వీర్యకణాల పరీక్షల నిర్వహించారు. ఈ మేరకు శ్రేయ హాస్పిటల్ వైద్యులు వసంత మాట్లాడుతూ మహిళలకు సంతానలేమి సమస్యలు ఈ ప్రాంతం మరియు గ్రామీణ ప్రాంతాల్లో చాలా ఉన్నాయని, మా శ్రేయ హాస్పిటల్ మరియు ఐవిఎఫ్ హాస్పిటల్ నుండి ఈ ప్రాంతంలో మరెన్నో సేవలు చేస్తామని, అలాగే రంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ప్రోత్సాహంతో ఇంకా ఇలాంటి వైద్య శిబిరలు నిర్వహిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రేయ హాస్పిటల్ మరియు ఐవిఎఫ్ వైద్య బృందం పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు బిక్ష

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండల కేంద్రమైన దోర్నాల్లోని స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం నందు శనివారం రాత్రి స్థానిక అయ్యప్ప స్వాములకు దోర్నాల సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, షేక్ సేక్షావలి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందరూ సమానమే అని, తెలిపారు. బిక్ష కార్యక్రమాన్ని అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ శత జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర -ఒంగోలు : ఒంగోలు మండల పరిధిలోని కరవది గ్రామంలో సీపీఐ శశాద్ జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో వున్న పార్టీ గ్రామ శాఖలు కరవది పార్టీ ఆఫీసు వద్ద పులి సుజాత, రెడ్డిపాలెం సెంటర్‌లో చిల్లర భుజంగరావు, గద్దల జీవరత్నం స్థూపం వద్ద దగ్గర జెండాను గద్దల ప్రభుదాసు, నరసింగరావు, ఉలిచి గ్రామ సెంటర్లో అద్దంకిలెనిన్ బాబు, గుండాయిపాలెంలో హైకం మస్తాన్ రావు స్థూపం వద్దజెండాను రాజా రావు సుధాకర్ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమనికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.హనుమారెడ్డి సీపీఐ సీనియర్ నాయకులు పి శీతారామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గద్దె సుబ్బారావు, శ్రీను,మూర్తి, కరవది హనుమంత రావు, పి.వి.సురేష్,పి నరసింహారావు, పి యకొ బు, సుబ్బయ్య, ఆచార్యులు, వెంకటారావు, సోమయ్య, రమేష్ రాజేష్ తదితరులు పాల్గొని జెండాపోల్స్ వద్దకు వచ్చి జెండాలను ఎగుర వేసే కార్యక్రమంలో పాల్గొని శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

30న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 30న స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి ఎంపీపీ ఏం మురళీకృష్ణ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖల పని తీరుపై సమీక్ష జరుగుతుందని, సమావేశానికి జడ్పీటీసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

కొత్త జిల్లాతో మారనున్న

రాజకీయ ముఖచిత్రం

- కురిచేడు, దొనకొండ మార్కాపురం జిల్లాలోకి
- పొదిలి..ప్రకాశం జిల్లాలోకి
- నేడు మంత్రివర్గంలో ఆమోదించే అవకాశం
- పారిశ్రామికంగా దొనకొండతో మార్కాపురం జిల్లాకు కలిసొచ్చే అవకాశం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల విభజనపై కసరత్తు కొలిక్కివచ్చింది. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు మార్కాపురం జిల్లాను ప్రకటిస్తూ నేడు మంత్రివర్గంలో ఆమోదించనున్నారు. అయితే జిల్లాలో ఉన్న వనరులు, మండలాల విస్తరణ పరిధి జిల్లా కేంద్రాలకు ప్రజల సౌకర్యార్థం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా మార్కాపురం కేంద్రంగా మార్కాపురంతో పాటు యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజక వర్గాలుగా జిల్లా ఏర్పడనుంది. ప్రకాశం జిల్లాలో ఒంగోలుతో పాటు అద్దంకి, సంతనూతలపాడు, దర్శి, కొండేపి, కందుకూరు నియోజకవర్గాలతో జిల్లా ఏర్పాటు కానుంది. అయితే దర్శి నియోజకవర్గంలో కురిచేడు, దొనకొండ మండలాలు మార్కాపురం జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉండటం, దొనకొండలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉండటం, అభివృద్ధి పరంగా దొనకొండను మార్కాపురం జిల్లాలో కలిపితే మంచిదన్న ప్రజాభిప్రాయాల మేరకు దొనకొండ మండలంతో పాటు కురిచేడు మండలాన్ని కూడా మార్కాపురం జిల్లాలో కలిపేందుకు ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు మార్కాపురం నియోజకవర్గంలో ఉన్న పొదిలి మండలాన్ని ప్రకాశం జిల్లాలోకి కలిపి దర్శి నియోజకవర్గంలో ఉన్న దొనకొండ, కురిచేడును మార్కాపురంలో కలిపి అన్ని ప్రాంతాల వాసులకు సముచిత న్యాయం చేసేలా మంత్రివర్గం ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉంటే ఆదివారం కురిచేడు మండలంలో కొంతమంది నాయకులు కురిచేడు మండలాన్ని ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలన్న డిమాండ్ వ్యక్తమైంది. పొదిలి మండలాన్ని మార్కాపురంలోనే కొనసాగంచాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తుండగా మార్కాపురం కన్న ప్రకాశం జిల్లాలోనే కలపడం సౌకర్యార్థంగా ఉంటుందని మరికొంతమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మంత్రివర్గ ఉపసంఘం పొదిలి మండలాన్ని ప్రకాశం జిల్లాలోనే విలీనం చేసేందుకు తుదినిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కురిచేడు, దొనకొండ మార్కాపురం జిల్లాలోనే కలవనున్నాయి. దీంతో ప్రకాశం జిల్లాలో పశ్చిమ ప్రాంత మార్కాపురం వాసులను ఇటు ప్రకాశం జిల్లాకు సముచిత న్యాయం జరిగినట్లు ఉంటుందని భావిస్తున్నారు. గత నెలలో దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలోనే కలుపుతున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం ప్రకటించిన నేపథ్యంలో దొనకొండ కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని ఆ ప్రాంతం నుంచి ఎక్కువ వినతులు ప్రభుత్వానికి అందడంతో ఆ రెండు మండలాలను ప్రజాభిప్రాయం మేరకు మార్కాపురం జిల్లాలో కలిపేందుకు ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మార్కాపురం, మదనపల్లి, పోలవరం జిల్లాలు ఏర్పాటుపై నేడు జరిగే మంత్రివర్గ సమావేశంలో తుదినిర్ణయం తీసుకొని ఆమోదించనున్నారు. అనంతరం గవర్నర్ ఆమోదం మేరకు పంపి కొత్త సంవత్సరం జనవరి 1న నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు.

ప్రతి బుల్లెట్ లక్ష్యాన్ని ఛేదించాలి

- పోలీసులు నైపుణ్యం పెంపొందించుకోవాలి
- ప్రజల, ప్రభుత్వ ఆస్తులు, ప్రాణాలను సంరక్షించాలి
- ఫైరింగ్ ప్రాక్టీస్‌లో ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-ఒంగోలు/చీమకుర్తి : పోలీసులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పూర్తి స్థాయి పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫైరింగ్ సాధన ప్రక్రియలో భాగంగా చీమకుర్తి నందు గల జిల్లా ఫైరింగ్ రేంజ్‌లో పోలీసు అధికారులకు నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ సందర్శించి అక్కడ జరుగుతున్న ఫైరింగ్ ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ పాల్గొని, ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తున్న అధికారుల్లో ఉత్సాహం, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్‌లో ప్రతి అధికారి తప్పనిసరిగా పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలని, ఫైరింగ్‌కు సంబంధించి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్‌లో క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యత వహిస్తుందని, ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు అత్యంత జాగ్రత్తగా, ఏకాగ్రతతో ఫైరింగ్ చేయాలన్నారు. ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఖచ్చితంగా చేదించే నైపుణ్యం పొందాలని సూచించారు.కొత్తగా వచ్చిన ఆయుధాలపై పూర్తి స్థాయి తర్ఫీదు పొందుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల, ప్రభుత్వ ఆస్తుల, ధన, ప్రాణాల రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అత్యంత కీలకమని, అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి జిల్లా పోలీసు శాఖ ఉన్నతి సాధనలో ఎల్లప్పుడూ ముందడుగు వేయాలని సూచించారు.ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను అభినందించి, రివార్డ్స్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దర్శి డీఎస్పీ లక్ష్మి నారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి. వి.రమణ కుమార్, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, డిటిసి డిఎస్పీ జి.గురునాథబాబు, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అప్సా ఆధ్వర్యంలో ఓరియంటేషన్ తరగతులు

విశాలాంధ్ర-ఒంగోలు : రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఒంగోలు పట్టణంలోని ప్రవేటు పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు వందశాతం మార్కులు సాధించే దిశగా 'ఎయిమ్ హై' పేరిట బ్లు ప్రింట్ పై సుదీర్ఘ అనుభవం కలిగిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సబ్జెక్టు వైస్ ఓరియంటేషన్ తరగతులు ఏపి ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడు వందల యాభై మంది మెరిట్ విద్యార్థులకు ఇంగ్లీష్ హిందీ ఫిజిక్స్ బయాలజీ మాథ్స్ సోషల్ సబ్జెక్ట్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అప్సా పూర్వాధ్యక్షుడు జాలిరెడ్డి గత ఏడాది నిర్వహించిన ఇదే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులే రాష్ట్ర, జిల్లా టాపర్లుగా నిలిచారని వందకు వంద మార్కులు స్కోర్ చేసుందుకు కావలసిన మెళుకువలు ఈ తరగతులలో అవగాహన చేసుకోగారని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకారమందించిన రైజ్ కాలేజీ యాజమాన్యం సిద్ధా భరత్‌కి అప్సా పట్టణ అధ్యక్షురాలు ఈవిఎస్ లక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన ఇటువంటి కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లప్పుడు అందిస్తామని రైజ్ కాలేజి చైర్మన్ సిద్ధా భరత్ తెలియచేసారు.

బోధ వ్యాధి నివారణకు రక్త పూతల సేకరణ

విశాలాంధ్ర-పామూరు : ఫైలేరియా వ్యాధి నివారణలో భాగంగా మండలంలోని బొట్ల గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పామూరు 2,4 సచివాలయం పరిధిలో శనివారము రాత్రి రక్తపూతల తీయుట జరిగినది. రాత్రిపూట రక్తపూత తీయు కార్యక్రమం ను బొట్లగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ దాదా షరీఫ్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరములు పైబడిన వారికి బోధ వ్యాధి నివారణకు రక్తపూతల సేకరణ జరుగుతున్నదన్నారు. ఆయా ప్రాంత ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకొని సహకరించాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు మరియు కో లోకేటెడ్ పి.హెచ్.సి ఆరోగ్య విస్తరణ అధికారి యన్. బ్రహ్మానందం మరియు హెల్త్ సెక్రటరీ విజయలక్ష్మి, మౌనిక ఆరోగ్య కార్యకర్త కృష్ణమోహన్, జె.సురేష్, నారాయణమ్మ, స్వాతి, లావణ్య, శ్రీలత మొదలగు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్



విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పెయింటర్స్ అసోసియేషన్ ప్రథమ మహాసభ స్థానిక ఎన్జీ హోమ్‌లో షేక్ నాగూర్, షేక్ ఖాసింపిరా అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్, సీపీఐ మండల కార్యదర్శి జిపి రామారావు, సహాయ కార్యదర్శి షేక్ గులాబ్ హుస్సేన్, ఏఐటీయూసీ నాయకులు గుజ్జుల బాల్రెడ్డి కాసిం పీరాలు పాల్గొన్నారు. సభను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం భవన కార్మికుల సంక్షేమ బోర్డును రద్దు చేయడం జరిగిందని రద్దయినభవన కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని యాసిన్ డిమాండ్ చేశారు, 8 గంటల పని దినాల కోసం చట్టాల ప్రకారం అమలుపరచాలని, భవన కార్మికులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వారి ఆర్థిక పరిస్థితులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని సంక్షేమ బోర్డు ద్వారా ప్రయోజనాలు కల్పించాలని ఆయన కోరారు. వ్యవసాయ కార్మికుల కొరకు మహిళల హక్కుల కొరకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు పోరాటాలు చేస్తున్న పార్టీని ఆయన కొనియాడారు. అనంతరం పట్టణ పెయింట్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా షేక్ గులాం హుస్సేన్, అధ్యక్షులు షేక్ నాగూర్, ఉపాధ్యక్షులు షేక్ ఖాజా పటాన్ షఫీ, కార్యదర్శి, మద్దెల మాల్యాద్రి, సహాయ కార్యదర్శులు త్రోవగుంట ఫిరోజ్, ఎస్‌డి సందాని, కోశాధికారి షేక్ ఖాజా పీరా, కార్యవర్గ సభ్యులుగా సయ్యద్ అలీ ఎస్ ఆర్ ఖాదర్ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ యూనియన్ సభ్యత్వాలు, యూనియన్ నిర్మాణం యూనియన్ యొక్క బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిన బాధ్యత కమిటీపై ఉన్నదని జిల్లా అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పెయింటర్స్ కార్మికులందరూ పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పొదిలి : విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 2026 నూతన మల్టీ మల్టీకలర్ క్యాలెండర్‌ను మంత్రి డోల వీరాంజనేయ స్వామి అలాగే మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాలాంధ్ర జాతీయ దినపత్రిక 1952లో మొదలై నేటికీ 73 సంవత్సరాలు జరుగుతున్నా బడుగు, బలహీన, పేదల సన్నిధిలో జరిగే నిజాలను వెలికి తీసి, అధికారులకు ప్రజలకు నేటికీ కూడా సేవలు అందిస్తూ, ప్రజలు మన్ననలు పొందుతున్న పత్రిక విశాలాంధ్ర దినపత్రిక అని కొనియాడారు. ఈ పత్రిక ఇలాగనే పేద ప్రజలకు జరిగే అన్యాయం ప్రభుత్వం నుండి పేదలకి విడుదలయ్యే పథకాలు దుర్వినియోగం కాకుండా పేదలకు తెలియజేస్తూ ఇంకా ఎంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏంసి చైర్మన్ డాక్టర్ ఇమాంసా, ఓబుల్ రెడ్డి, కుదూస్, మౌలాలి, అంజిరెడ్డి, పరికుంట్ల అనిల్, రసూల్, యలమంద, గురుపూడి భాస్కర్ నరేష్, కాటూరి శ్రీను, వెంకటేశ్వర్ రెడ్డి, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రెడ్డి సంఘం రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శిగా బీమిరెడ్డి

విశాలాంధ్ర -తాళ్లూరు: ఎపీ రెడ్డి సంఘం రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శిగా తూర్పుగంగవరంకు చెందిన బీమి రెడ్డి నాగమల్లేశ్వర రెడ్డి నియమిస్తూ ఆ సంఘ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కె.రామక్రిష్టా రెడ్డి నియామక పత్రం అందించారు. తనను సంఘ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శిగా ఎంపిక చేయినందుకు మల్లేశ్వర రెడ్డి సంఘ రాష్ట్ర లీగల్ అధ్యక్షుడు కె.రామక్రిష్టా రెడ్డికి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.రామక్రిష్టా రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభ్యున్నతికి తన వంతు చేయూత ఇచ్చి సంఘ అభ్యున్నతికి పాటుపడనున్నట్లు ఈ సందర్భంగా బీమి రెడ్డి మల్లేశ్వర రెడ్డి తెలిపారు. లీగల్ సెల్ కార్యదర్శిగా నియమితులైన బీమి రెడ్డికి పలువురు నాయకులు, బంధు మిత్రులు అభినందనలు తెలిపారు.

వసంత కిరణ్‌ను కలిసిన గంటా వెంకటరమణారెడ్డి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాలలోని శ్రీ రంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహణకు నరసరావుపేట శ్రేయ హాస్పిటల్స్ సెంటర్ డాక్టర్ వసంత కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసరావుపేట శ్రేయ హాస్పిటల్స్ సెంటర్ డాక్టర్ వసంత కిరణ్‌ని దోర్నాల వైసిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. డాక్టర్ వసంత కిరణ్ వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

ఎంపీపీ, వైస్ ఎంపీపీ టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని వెలిగండ్లలో వైయస్సార్ పార్టీ నందు కీలకంగా ఉన్న ఎంపీపీ రామన మహాలక్ష్మి, వైస్ ఎంపీపీ భారతి, సీనియర్ నాయకులు నాగూర్ యాదవ్, కొటాలపల్లి సర్పంచ్ రామన భాస్కర్ రెడ్డి వైయస్సార్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో ఆదివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టిడిపి కండవలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ పార్టీ ఎదుగుదలకు మండలంలో బలంగా తెలుగుదేశం కానున్నదని ఆయన అన్నారు. వీరితోపాటు వారి అనుచరులు కుటుంబ సభ్యులు 100 మంది తో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, బీరం వెంకటేశ్వర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మినీగా కాశయ్య, చెంచి రెడ్డి, కసునూరి మౌలాలి, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీటీసీ లక్ష్మీ నరసయ్య వర్ధంతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్లలో మాజీ ఎంపీటీసీ కామ్రేడ్ పిల్లి లక్ష్మీనరసయ్య ప్రథమ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దళిత మహాసభ జిల్లా కార్యదర్శి ధర్నాశి పెద్దన్న మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో ఎన్నో ఏళ్లుగా క్రియాశీలక సభ్యునిగా ఎన్నో ఉద్యమాలలో పాల్గొన్నారని, ఎంపీటీసీగా సేవలందించారని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాగు మడుగు సర్పంచి భూదాల జోసెఫ్ కమలాకర్ రావు, దర్జీల సంఘం మాజీ అధ్యక్షులు పి చిన్న, హైదరాబాద్ హెచ్ఎం టి.హిల్స్ కాలనీకి చెందిన బిల్డర్ వి.కోటేశ్వరరావు, వీఆర్‌పె దార్ల రామారావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు 'గొట్టిపాటి' శంకుస్థాపన

విశాలాంధ్ర-దర్శి : దర్శి టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి 29తేదీ సోమవారం దర్శి మండలంలో పాలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో ప్రారంభోత్సవాలు చేస్తారని కార్యాలయ ప్రతి నిధి తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు దర్శి మండలం, పెద్ద ఉయ్యాలవాడ గ్రామంలో టీడీపీ నాయకులు నాదెండ్ల వెంకటేశ్వర్లు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2గంటలకు దర్శి పట్టణం, లంకోజన పల్లి రోడ్డులోని టీడీపీ కార్యాలయం వద్ద ఉత్తమ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభినందన పత్రాలు అందజేస్తారు. సాయంత్రం 4గంటలకు 19వ వార్డ్ పుచ్చలమెట్ట, ఆర్టీసీ డిపో వద్ద సైడ్ డ్రైన్స్‌కి శంఖు స్థాపన చేస్తారు. సాయంత్రం 4.30 గంటలకు 4వ వార్డ్ లో సైడ్ డ్రైన్స్‌కి శంఖు స్థాపన చేస్తారు. 5గంలకు హ్యాపీ హోమ్స్‌లో హైమాస్ - లైట్ ప్రారంభోత్సవం చేస్తారని చెప్పారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని అన్నారు.

జాతీయ మారథాన్ పోటీలకు ఎంపికైన నల్లగుంట్ల విద్యార్థి

విశాలాంధ్ర-కొమరోలు : ఈ నెల 24న ఏలూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-16 మారథాన్ పోటీల్లో నల్లగుంట్లకు చెందిన షేక్ నాయబ్ రసూల్ తృతీయ స్థానం సాధించారు. ఈయన కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నారు. ఈ పోటీల్లో జిల్లా నుంచి 8 మంది పాల్గొనగా, నాయబ్ రసూల్ తృతీయ స్థానం సాధించారు. నల్లగుంట్లలోని సాధారణ కుటుంబంలో పుట్టిన ఈయన కళాశాలలో ఎటువంటి వ్యాయామ శిక్షణ లేకున్నా గ్రామంలోని ప్రధాన రహదారిపై సాధన చేసి ఈ పోటీల్లో పాల్గొన్నారు. జనవరి నెల 28న జార్ఖండ్లో జరుగు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరచున్నట్లు ఆయన తెలిపారు.

శ్రీనివాసులకు ప్రశంస పత్రం అందజేసిన ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-సిఎస్ పురం : సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో కృషిని కార్యకర్తలని గుర్తించి నారా లోకేష్ ప్రశంసిస్తూ అందజేసిన ప్రశంసా పత్రం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మండల కేంద్రమైన సిఎస్పురం పట్టణానికి చెందిన మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాసులుకు ఆదివారం అమరావతి గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో బత్తుల శ్రీనివాసులకి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓర్చు ఆదినారాయణ బత్తుల పెదకూరవయ్య బత్తుల మోహన్ రావు బత్తుల తిరుపతయ్య బండారు వరలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగరత్నం చిత్రపటానికి ఎమ్మెల్యే ఘన నివాళి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి సురేష్ తల్లి వెంకట నాగరత్నంకు ఆదివారం తన నివాసం వద్ద దశదినకర్మ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్ లోకసాని బాలాజీ పాల్గొని నాగరత్నం చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబానికి సంతాప ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు మన్నం ప్రసాద్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు టిడిపి నాయకులు రాఘవరావు మహిళ టిడిపి నాయకురాలు మన్నం రంగనాయకమ్మ నార్ని మాధవి ఝాన్సీ సుబ్బారెడ్డి టిడిపి నాయకులు నువ్వుల మీరయ్య పాడి బండ్ల కుబ్రేంద్రరావు మోనపాటి వెంకటరావు చిట్టెం శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న లక్ష్మి సాయి ప్రియాంక

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని చలువాది లక్ష్మీ సాయి ప్రియాంకకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదగా బెస్ట్ అవార్డును అందజేశారు. తిరుపతిలో 27న జరిగిన రాష్ట్రస్థాయి కౌశల్ పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు నాలుగో స్థానంలో నిలిచినది. ముఖ్యంగా రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ కనపర్చిన 6 జట్లకు మంత్రి సత్య కుమార్ యాదవ్ బెస్ట్ ప్రియాంక లక్ష్మి రాష్ట్రస్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచినందుకు అవార్డు బహుమతి అందజేశారు. వీరికి గైడ్ టీచరుగా వ్యవహరించిన టి.సుబ్బారావును హెచ్ఎంఎం ప్రమోద ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి సాయి ప్రియాంక తండ్రి చలువాది రాము పాల్గొన్నారు.

గంగా భవానికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు ప్రకాశ రావు, కామేశ్వర శర్మ, బాల రాజు, విజయ లక్ష్మిల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులను ఆశీర్వాదం అందించారు. ఈఓ నర్రా నారాయణ రెడ్డి, ఆర్‌పి ప్రసాద్ భక్తులకు కావలసిన సౌకర్యాలను పర్యవేక్షించారు. గుంటి గంగా భవాని ఆలయ అన్నదాన సత్రంలో అన్నదానం నిర్వహించారు.

రైలులో 11.5 కిలోల గంజాయి స్వాధీనం

- 37గంజాయి చాక్లెట్లు స్వాధీనం
- ఒంగోలు రైల్వేస్టేషన్లలో ముమ్మరంగా పోలీస్ తనిఖీలు

విశాలాంధ్ర-ఒంగోలు : గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా, ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో ఒంగోలు రైల్వే స్టేషన్‌తో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సైలు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని, మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం రాక్సీతో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కార్యాలయాలు తదితర ప్రదేశాలను సమగ్రంగా పరిశీలించారు. అదేవిధంగా, అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల బ్యాగులు మరియు ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలప్పుజా ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు నుంచి సింగరాయకొండ వరకు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు 11.5 కిలోల గంజాయి మరియు 37 చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. తమిళనాడులోని నాగపట్నంకు చెందిన ఆషి, ఒడిశాకు చెందిన రంజిత్ బుడెక్, బసుదేవ్ బుడక్, లోకేంద్ర బ్యారేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి మరియు మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్సైలు శివరామయ్య,సుదర్శన్, మధుసూధనరావు, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

భూ సేకరణ నిలిపివేతకు వినతి

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల పరిధిలోని కలికివాయ గ్రామం నుండి కన్నమళ్ళ ఫ్లైఓవర్ వరకు విస్తరించి ఉన్న ఎమర్జెన్సీ లాండింగ్ రన్వేకు ఇరువైపుల ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణను నిలిపివేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామికి ఆదివారం తన నివాసం వద్ద భూ బాధితులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సింగరాయకొండ పరిసర గ్రామాల ప్రజలు కేయంసి కన్స్ట్రక్షన్ ఎమర్జెన్సీ లండింగ్ ఫెసిలిటీ కంపెనీకి భూ స్థితిలో విమాన భద్రతకు, ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి, ప్రభుత్వ ఖజానాకు తీవ్రమైన ముప్పుగా మారిందని, నాసిరకం నిర్మాణం వలన విమాన ల్యాండింగ్కు పూర్తిగా అనర్హమని అనేక మలుపులతో నిర్మించబడిందని గుంతలు, పగుళ్ళు, రోడ్డు బ్రేకులు స్పష్టంగా కనిపిస్తున్నాయి, కేవలం 30-40 టన్నుల వాహనాలకే 2 సంవత్సరాల్లోనే రోడ్డు దెబ్బతింటే, విమానాల బరువును ఇది ఎలా భరించగలవని పేర్కొన్నారు. కనుక డీజీసిఏ అండ్ ఐసిఏఓ నిబంధనలకు పూర్తి విరుద్ధం, ఈయల్యఫ్ అనేది నేరుగా ఎటువంటి అడ్డంకులు లేకుండా పూర్తి సమతలంతో ఉండాలి కానీ ప్రస్తుతం ఉన్న నిర్మాణం పైలెట్ లకు నియంత్రణ కోల్పోయి విమానాలకు, ప్రజలకు ప్రాణాంతక ప్రమాదంగా మారుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే ఖర్చు చేసిన డబ్బుతో సరిపోక మరొక 11.25 హెక్టార్ల భూసేకరణ సుమారు 28 ఎకరాల భూమి సేకరించి ప్రాజెక్టును సముద్రానికి 10 కి.మీ పరిధిలోకి విస్తరించడం వలన పర్యావరణానికి తీవ్రమైన ముప్పు వాటిల్లుతుందని ప్రజలకు ఎటువంటి స్పష్టమైన చట్ట ప్రకారం సంబంధిత ప్రభుత్వ ప్రభావిత ప్రాంతాలలో ఎటువంటి గ్రామ సభలు, పారదర్శకత జరపలేదని వారు వాపోయారు. అదేవిదంగా పక్షుల సంచారం విమాన ప్రమాదాలకు ప్రధాన కారణం ఈ ప్రాంతం. తీరప్రాంతం నీటి వనరులు, వ్యవసాయ పొలాలు సమృద్ధిగా పంటలు పండించుకునే రైతులకు అన్యాయం న్యాయం చేయాలని మంత్రి స్వామికి వారు విన్నవించుకున్నారు వారు సానుకూలంగా స్పందించి కలెక్టర్ దృష్టికి సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేకూరాల చర్యలు చేపడతానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లాయర్ శ్రీనివాసరావు,డి కరుణాకర్ రెడ్డి, కనిగిరి వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, సుధాకర్ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

పామూరు సీఐ మాకినేని

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, రోడ్డు భద్రతపై నియంత్రణ సాధించడమే లక్ష్యంగా పామూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మాకినేని శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు, జెసిబి డ్రైవర్లు, తోపుడు బండ్ల వ్యాపార నిర్వహకులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. సీఐ శ్రీనివాస్రావు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ఇకపై హెచ్చరికలకే పరిమితం కాదు. అక్రమ పార్కింగ్, రోడ్ల ఆక్రమణ, నిర్లక్ష్య డ్రైవింగ్ పై కఠిన చర్యలు తప్పవు. ప్రజల ప్రాణాలే పోలీసుల తొలి ప్రాధాన్యం అని స్పష్టమైన హెచ్చరిక చేశారు. తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు మాట్లాడుతూ రవాణా నియమాలు పాటించడం చట్టబద్ధ బాధ్యతతో పాటు సామాజిక కర్తవ్యమని పేర్కొన్నారు. మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల సహకారం లేకుండా శాశ్వత పరిష్కారం సాధ్యంకాదని, పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి జీ.అరవిందరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్, ఏఎస్సై జిలాని, ఏంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, తెలుగు యువత అధ్యక్షులు మెంట నరసింహారావు, పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, తోపుడు బండ్ల వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు పామూరులో టీడీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు : స్థానిక నెల్లూరు రోడ్డులో బ్రైట్ హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి మండల కార్యాలయమును సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు కనిగిరి శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభిస్తారు అని మండల తెలుగుదేశం అధ్యక్షులు బొల్లా నరసింహారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున తెలుగుదేశం పార్టీకి చెందిన 25 గ్రామ పంచాయతీ టిడిపి కమిటీ నాయకులు, మహిళ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్‌స్, టిడిపి అనుబంధ విభాగాల నాయకులు, జనసేన బిజెపి నాయకులు పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని బొల్లా నరసింహారావు కోరుచున్నారు.

షేక్ ఖాదర్ బాషా మృతికి నివాళులు

విశాలాంధ్ర - పొదిలి : పొదిలి రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ బాషా ఆదివారం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. మృతదేహానికి పొదిలి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ బాదుల్లా, ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కె.ఎలమందరెడ్డి, దాసరి గురుస్వామి, కే జే మోహన్ రావు డివి సుబ్బారావు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బలోపేతం చేయాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్

విశాలాంధ్ర-కనిగిరి : స్థానిక దర్శి చెంచయ్య భవన్ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహాసభ సీపీఐ మండల కార్యదర్శి జేపీ రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ విచ్చేసి మాట్లాడుతూ కార్మికుల చట్టాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు కార్మికులకు ఉన్నదని, కనీస వేతనాల కోసం పోరాటం చేయవలసిన బాధ్యత కార్మికులపై ఉన్నదని, కోవిడ్ కార్మికులను అప్కస్‌లో చేర్చేవరకు పోరాటం చేయాలని, యూనియన్‌లో సభ్యులను పెంచుకొని యూనియన్ బలోపేతం చేయవలసిన బాధ్యత నూతన కమిటీ మీద ఉన్నదని, మున్సిపాలిటీలో జనాభాకు తగ్గట్టు కార్మికులను పెంచే వరకు యూనియన్ తరుపున పోరాటం చేయాలని, కారుణ్య నియామకాలను వారి కుటుంబాలకు చేరేవరకు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ యూనియన్ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా షేక్ ఖాదర్ వలీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చింతగుంట్ల రవి, ఉపాధ్యక్షులు షేక్ మస్తాన్,, ప్రధాన కార్యదర్శి గంగవరపు కిరణ్, సహాయ కార్యదర్శి పి సుబ్రహ్మణ్యం,, కోశాధికారి ఎస్కె నాసర్వలి, కార్యవర్గ సభ్యులుగా ఎస్డి ఆర్షాద్, డి.రత్తయ్య, సిహెచ్ అశోక్ లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ చేసిన తీర్మానాలు కొవిడ్ వర్కర్స్‌ను ఆఫ్కస్‌లో చేర్చాలని, యూనియన్లు సభ్యులను పెంచే దానికి ప్రయత్నం చేసే బాధ్యత తీసుకోవాలని, పెరుగుతున్న జానా భాను బట్టి కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని కారుణ్య నియామకాల కుటుంబాలకు అండగా నిలవాలని, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాల కోసం పోరాటం చేయాలని తీర్మానించడమైనది. ఈ కార్యక్రమంలో సయ్యద్ యాసీన్ జిపి రామారావు, నాసర్వలి, రత్తయ్య, కిరణ్, ఖాదర్ వలీ, కోటయ్య మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

సంక్రాంతికి మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-పీసీపల్లి : సంక్రాంతి పండగ పర్వదినం సందర్భంగా పీసీపల్లి మండలంలోని పెద అలవలపాడు గ్రామంలో పెద అలవలపాడు యూత్ ఆధ్వర్యంలో జనవరి 10 నుండి 16 వరకు మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని నిర్వహకులు ఓ ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి క్రీస్తుశేషులు పువ్వాడి నాగయ్య జయమ్మ జ్ఞాపకార్థకంగా వారి కుమారులు పువ్వాడి నరేంద్ర నాగరాజు నాగార్జున రూ.30116లు రెండవ బహుమతి క్రీస్తు శేషులు నల్లూరి కొండలరావు జ్ఞాపకార్థం వారి తమ్ముడు ప్రసాద్ రూ 20116లు మూడవ బహుమతి క్రీస్తు శేషులు సురేష్ జ్ఞాపకార్థం వారి తండ్రి పువ్వాడి బ్రహ్మయ్య రూ. 12116లు అందజేయటం జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు జనవరి 6వ తేదీలోపు రూ 799 రూపాయల ఎంట్రీ ఫీజుతో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతి ఉంటుందని తెలియజేశారు. కమిటీ వారు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆసక్తిగలవారు 7730886923, 7095866832, 8978247519, 93927 31054 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కురిచేడు మండలాన్ని దర్శి నియోజకవర్గంలో కొనసాగించాలి

టీడీపీ మాజీ అధ్యక్షులు కాట్రాజు నాగరాజు

విశాలాంధ్ర-కురిచేడు : కురిచేడు మండలాన్ని దర్శి నియోజకవర్గంలోనే ఉంచి, ప్రకాశం జిల్లాలోని కొనసాగించాలని మండల గ్రామ ప్రజల సలహా మేరకు మండల తెదేపా పార్టీ నిర్ణయం చేయడం జరిగింది అని టీడీపీ నాయకులు కాట్రాజు నాగరాజు ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోనాగరాజు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో కురిసేడు మండలము యధావిధి గానే కొనసాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కురిసేడు మండల వాసులు అందరి అబిస్తానమేరకు గతంలో ఉన్నట్లుగానే ఉంచాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినీలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించం

విశాలాంధ్ర-మార్కాపురం : కస్తూరీ భాయి స్కూల్ నిర్వహణ మరియు విద్యార్థుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని సమగ్ర శిక్షా జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దాసరి అనిల్ కుమార్ హెచ్చరించారు. కలుజువ్వల పాడు గ్రామంలో కస్తూరి బాయి స్కూల్ లో విద్యార్థినులపై వేధింపులకు స్కూల్ యాజమాన్యం పాల్పడిన విషయం తెలిసిందే. ఈ సమాచారాన్ని అందుకున్న కలెక్టర్ స్కూల్‌లో జరిగిన పరిణామాలపై విచారించి నివేదిక ఇవ్వాలని ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అనిల్ కుమార్‌ను ఆదేశించారు. దీంతో ఆయన ఆదివారం స్కూల్‌ను సందర్శించి విద్యార్థినిలతో జరిగిన ఘటనపై వారి అడిగి తెలుసుకున్నారు. మండల విద్యాశాఖ అధికారి సుబ్బారావు, ఇన్స్టిట్యూషన్ వన్ ఆఫీసర్ ఇంచార్జ్ జ్యోత్స్న కుమారి, జిసిడిఓ హేమలత పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన వాజ్‌పేయి

విశాలాంధ్ర -చీమకుర్తి: భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి 100 జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రామతీర్థంలోని కమ్మవారి సత్రం నందులపాడు నియోజకవర్గ కార్యకర్తలు అటల్ సుశాసన సమ్మేళన కార్యక్రమం బిజెపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు గుండా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు సంఘం శ్రీనివాసరావు మాట్లాడుతూ మన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి మన దేశానికి తన పదవీకాలంలో బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని దానిని వారసత్వంగా మన ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని విశదీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అమర సింహం ప్రకాశం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల సత్యవతి, చీమకుర్తి మండల పట్టణ అధ్యక్షుడు బొడ్డు శంకర్రావు, సంతనూతలపాడు మండల అధ్యక్షులు బాలినేని కళ్యాణ్ రెడ్డి,సంతనూతలపాడు మండల అధ్యక్షులు కోరా నాగేశ్వరరావు,లక్ష్మి,నగేష్, బాబు,సంఖ్య సుబ్బారావు, తెల్లమేకల శ్రీనివాసరావు, బొడ్డపాటి వెంకటేశ్వర్లు,, పాల్గొన్నారు.

4న కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 11వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - పొదిలి : పొదిలి పట్టణంలో జనవరి 4 ఆదివారం నాడు ఆంధ్ర ప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - ప్రకాశం జిల్లా11వ వార్షికోత్సవ వేడుకలను అఖిలభారత కాపు సమైక్య అధ్యక్షులు, జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొదిలి రథం రోడ్డులోని శ్రీ సాయి బాలాజీ కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రావణి వెంకటేశ్వర్లు ఆఫీసు నందు కాపు యువతతో ఆదివారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ స్థాయిలో హాజరుకానున్న కాపు టీచర్స్‌కు, కాపు నాయకులకు, కాపు కుటుంబ సభ్యుల వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

ఉత్తమ కార్యకర్తగా పైడిమర్రి శీను

విశాలాంధ్ర-కనిగిరి : ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయమైన అమరావతి గ్రౌండ్స్ నందు ఉత్తమ కార్యకర్తలకు ప్రశంస పత్రాలు అందజేస్తున్న ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు 17వ వార్డు 136వ బూత్ అధ్యక్షునిగా సేవలు అందించినందుకు గాను ఉత్తమ కార్యకర్తగా పైడిమర్రి శ్రీనివాసులు ప్రశంసాపత్రం అందుకున్నారు. శ్రీనివాసులు మాట్లాడుతూ ఉత్తమ కార్యకర్తగా గుర్తించినందుకు 17వ వార్డులో కార్యకర్తలకు, ప్రజల అవసరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యను అత్యంత వేగంగా పరిష్కరిస్తానని తెలిపారు.

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : అర్హులైన పేదలందరికి ఇండ్ల పట్టాల ఇవ్వాలని సిపిఎం జిల్లానాయకులు జె.జయంతిబాబు పేర్కొన్నారు. మండలంలోని అమ్మనబ్రోలులో గత ప్రభుత్వంలో ఇండ్లపట్టాల కొరకు కొనగోలు చేసిన భూముల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. జయంతిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఘుమారు కోటిరూపాయలు వెచ్చించి 7ఎకరాలు భూమిని కొనుగోలు చేసిందని దాంతో పేదలకు పట్టాలు ఇచ్చేందుకు అర్హుల జాబిత తయారు చేసారు ఆ జాబితాలో అవకతవకలు ఉన్నాయని అప్పట్లో రాజకీయ కారణాలతో కోర్టును ఆశ్రయించారు తద్వార పట్టాలు పంపిణీ ఆగిపోయింది అప్పటినుండి అవతవకలను సరిచేసి పేదలకు పట్టాలు ఇవ్వవలసి ఉండగా గతప్రభుత్వం మూడుసంవత్సరాలు కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలవు చున్న వాటి ఊసే పట్టించుకోలేదని విమర్శించారు. దాంతో పేదలు ఇండ్ల స్థలాలు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్క ప్లాంటు కొనుగోలు చేయాలన్నా 3 నుండి 4 లక్షల వరకు ఖర్చు అవుతుందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల్లో ఘుమారు 300 మంది పేదలకు పట్టాలు ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు.

ఉత్తమ కార్యకర్తలకు ప్రశంస పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర-కనిగిరి : ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయమైన అమరావతి గ్రౌండ్స్ నందుసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చేసిన కృషిని గుర్తించి నారా లోకేష్ ప్రశంసిస్తూ ఉత్తమ కార్యకర్తగా గుర్తించి ప్రశంసా పత్రం మెమొంటోలను కార్యకర్తలకు ఎమ్మెల్యేముక్కు ఉగ్రనరసింహారెడ్డి అందజేశారు. నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన సుమారు 100 మందికి ఉత్తమ కార్యకర్తలుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న కార్యకర్తలకు పార్టీ గుర్తించి ఉత్తమ కార్యకర్తలుగా ఎంపిక చేశారని వారందరికీ అభినందిస్తూ రాబోవు రోజుల్లో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు సంబంధించిన టిడిపి మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జిలు, కే ఎస్ ఎస్ సభ్యులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జయపాల్‌కు ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర - కొరిశపాడు : రావినూతల గ్రామంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన పులిపాటి జయపాల్ లివర్ ఇన్ఫెక్షన్ తో తీవ్ర అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకున్న భీమ్ రావ్ సర్వీస్ సొసైటీ వారు స్పందించి మానవత్వంతో మనం- మన సంఘం కొరకు అనే సామాజిక బాధ్యతతో రూ. 30 వేల ఆర్థిక సాయం ఆసుపత్రి చికిత్స నిమిత్తమై అందజేయడం జరిగిందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

కుక్కలు బాబోయ్‌.... విముక్తి కల్పించండి

విశాలాంధ్ర -చినగంజాం : చినగంజాం మండలం కడవకుదురు గ్రామంలో ఎక్కడ చూసినా గ్రామ సింహాలు దర్శనమిస్తున్నాయి ప్రజలపై దాడి చేస్తున్నాయి. దీంతో బడికి వెళ్లే పిల్లలు, సైకిల్లో మోటర్ సైకిల్ వాహనదారులు, భయాందోళనకు గురవుతున్నావని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కడవకుదురు గ్రామస్తులను కుక్కల దాడుల నుండి గ్రామస్తులను కాపాడాలని కోరుకుంటున్నారు.

ప్రజలకు అండగా సీపీఐ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వందేళ్లగా సీపీఐ జెండా ప్రజలకు అండగా నిలబడి పోరాటాలు చేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగంకొండ తెలిపారు. బాపట్ల పట్టణంలోని ఉప్పర పాలెం రోడ్డు వద్ద ఉన్న కామ్రేడ్ జేబీ శ్రీధర్ స్మారక స్థూపం దగ్గర సీపీఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సీపీఐ జెండాను,తాలూకా ఆఫీస్ వద్ద మున్సిపల్ ఆఫీస్ వద్ద సిబిజెడ్ చర్చి వద్ద కామ్రేడ్ జెబి శ్రీధర్ స్మారక స్థూపం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర సంగ్రామంలో ఇసుమంత పాత్రలేని సంఘపరివార శక్తులు దేశభక్తి గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కాళ్ళు మొక్కి కప్పం గట్టి అధికారాన్ని కాపాడుకున్న బిజెపిలో కేంద్ర మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా కీలకమైన స్థానాల్లో ఉన్నారని, దేశం కోసం త్యాగం చేసిన కమ్యూనిస్టులు 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్లో ఎస్వీ ఘాటే ప్రధాన కార్యదర్శిగా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడిందని ఆనాడే సంపూర్ణ స్వతంత్ర నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని కనీసం లాఠీచార్జి దెబ్బలు తిన్న నాయకుడు బిజెపిలో ఒక్కరూ లేరని ,ఈ నాయకులు మోడీ అమిత్‌షాలు దేశభక్తి గురించి మాట్లాడు తున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీని చంపి నవారే దురదృష్టవశాత్తు ఈ దేశాన్ని పరిపాలిస్తు న్నారని ప్రగల్భాలు పలుకుతున్నారని అర్బన్ నక్స లైట్లు అని ముద్ర వేశారన్నారు. ప్రజా సమ స్యలపై పోరాటం చేసే కమ్యూనిస్టులపై ఉక్కు పాదం మోపాలని చూస్తున్నారని భవిష్యత్తులో కమ్యూనిస్టులు అందరూ కలిసి ఒకే జెండాగా రావాల్సిన అవసరం ఉందని అదే కమ్యూనిస్టులుగా నిజమైన నివాళి అన్నారు. సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు మామిడి బత్తుల వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా నాయ కులు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, అంజి, ఫణి, ఎలుక కొండలు, ఎలమంద,జాన్సన్, గోపిరాజు,కోకి కొండారెడ్డి, వల్లే వెంకటేశ్వర్లు, తాత సాంబ శివరావు, నరసింహ నాగరాజు,తన్నీరు ర్యాన్,అప్పిల సరోజ, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న ఏపీ జేఏసీ రాష్ట్ర మహాసభ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఏపీ జే ఏ సి అమరావతి, బాపట్ల జిల్లా కార్యవర్గ సమావేశము జిల్లా జేఏసి చైర్మన్ సి.హెచ్.సురేష్‌బాబు, టి.రజనీకాంత్, జిల్లా జనరల్ సెక్రటరీ అధ్యక్షతన ఆదివారం కలెక్టరు కార్యాలయంలోని రెవెన్యూ భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ 5వ తేదీన జరిగే విజయవాడ పట్టణంలోని తుమ్మలపల్లి కళా క్షేత్రం నందు జరిగే ఏపీ జేఏసీ అమరావతి "రాష్ట్ర మహాసభ" ను జయప్రదం చేయాలని ఈ మహాసభకు రాష్ట్రంలోని 92 డిపార్టుమెంట్ సంఘాలకు సంబంధించిన సభ్యులు అందరు హాజరు కావాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు స్వచ్ఛందంగా హాజరు కావాలని, రాష్ట్ర ఉద్యోగుల ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ సంఘాలతో జాయింట్ యాక్షన్ కమిటీ మీటింగ్ జరిపి ముఖ్య మంత్రి ఇచ్చిన మాట మేరకు ఇప్పటికే ఆర్టీసీ ఉద్యోగులు వేలాది మందికి పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని, అలాగే మహిళా ఉద్యోగినులకు చైల్డ్ కేర్ లీవ్ సర్వీస్ మొత్తంలో ఎప్పుడైనా వాడుకునేలా చారిత్రాత్మక ఉత్తర్వులు ఇటీవల జారీ చేశారని, వివిధ శాఖల్లో పనిచేసే అనేక మంది క్రింది స్థాయి ఉద్యోగుల పేర్లను (నామిని క్లేచర్) కొంత కించపరిచే విధంగా ఉన్నందున అవన్నీ మార్పులు చేసేందుకు అన్ని శాఖాధిపతుల నుండి ప్రతిపాదనలు కోరారు. ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న బొప్పరాజుని కూడా ఒక మెంబర్‌గా నియమించడం మన ఏపీ జేఏసీ అమరావతిగా సంబంధించిన విషయమని, మన ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి అందరు ఐక్యంగా కలసికట్టుగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర మహిళా విభాగం, సెక్రటరీ జనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి, అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోన ఆంజనేయకుమార్, క్లాస్ 4 ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ మల్లేశ్వరరావు, అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, జి.అనుపమ, ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు, గరికపాటి బ్రహ్మయ్య హాజరై పాల్గొని మాట్లాడారు. ఏపీ జేఏసీ అమరావతి బాపట్ల జిల్లా జనరల్ సెక్రటరీ టి.రజనీ కాంత్, అసోసియేట్ చైర్మన్ బి.టి. వలి మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు పి.రజని, సెక్రెటరి యస్. కె.హజారా బేగం, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు సుమన్ , కొ-ఆపరేటివ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణా రెడ్డి, ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు రాము పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - పర్చూరు : రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆధ్వర్యంలో అపోలో స్పెక్ట్రా చీరాల హాస్పిటల్ వారి సౌజన్యంతో, ఉచిత మెగా మెడికల్ క్యాంపు స్థానిక రోటరీ భవన్‌లో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో అపోలో స్పెక్ట్రా హాస్పటల్ ఎండి డాక్టర్ డి. రవి కిరణ్ మరియు డి. నిరుపమ సారధ్యంలో ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్ల బృందంతో క్యాంపు విజయవంతంగా నిర్వహించారు. డాక్టర్ రవి కిరణ్ మాట్లాడుతూ ఇప్పటికే తమ హాస్పటల్లో సీఎంఆర్ఎఫ్ ఉన్నదని త్వరలో ఈ హెచ్ ఎస్ మరియు ఆరోగ్యశ్రీ కూడా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం కు కొల్లా సాకేత్ ఫౌండేషన్ ద్వారా ప్రవాసాంధ్రులు శ్రీనివాసరావు,లక్ష్మి దంపతులు ఆర్థిక సహకారం అందించారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానంద రెడ్డి ,అసిస్టెంట్ గవర్నర్ నాగబైరు శ్రీనివాసరావు, సభ్యులు నాగుబడి సుబ్బారావు, భవనం రాజగోపాల్ రెడ్డి , పాబోలు ఉదయభాస్కర్, తేళ్ల రమేష్ చంద్ర, పోలిశెట్టి చంద్రశేఖర రావు ,కాసా అశోక కుమార్, కోట హరిప్రసాదరావు, కోట శ్రీనివాసరావు, ఏజీజి కే రెడ్డి, పాబోలు వెంకటేశ్వర్లు, మున్నంగి వెంకటసుబ్బయ్య, ఎల్.లక్ష్మణరావు, దండా వెంకటేశ్వర్లు మరియు హాస్పటల్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ మీడియా సమావేశం

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక వైసీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరి చందు ఆధ్వర్యంలో జరిగిన పర్చూరు నియోజకవర్గ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో పర్చూరు నియోజకవర్గ వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ,రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన్ రెడ్డి పాల్గొ న్నారు. సమావేశంలో సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గాదె యశ్వంత్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి బట్టు అనిల్ కుమార్,చల్లా చలమా రెడ్డి,నిడమానూరి రమేష్,శీలం యిర్మియా,పెద్దపల్లి సన్నీ అశోక్ మరియు సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఏలూరికి రాయపాటి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ను తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రాయపాటి సీతయ్య , గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపాడు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామంలోని సమస్యలపై దృష్టి పెట్టాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, నల్లపనేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారకరామారావు, కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్, వజ్జా సుబ్బరామయ్య, కర్లపూడి నారాయణస్వామి, సింగ్ చంద్రశేఖర్, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు, పోలూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రకృతి కషాయాల తయారీపై అవగాహన

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రకృతి సహజంగా లభించే ఆకులు, ఇతరత్రా ముడి పదార్థాలు ద్వారా కషాయాల తయారీ గురించి రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆ విభాగం ఎఫ్ఎంటీ దిండు వెంకట సుబ్బారావు తెలిపారు. ఆదివారం అడవిపాలెంలో అవార్డు స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో గిరిజనుల జీవోపాధుల అభివృద్ధిలో భాగంగా పల్నాడు జిల్లాకు చెందిన రైతులకు శిక్షణ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ఏ, ఏంం, ఏటీఎం రకాలతో పాటు సూర్య మండలనకు సంబంధించిన కషాయాలపై అవగాహన కల్పించారు. వీటి వల్ల ప్రకృతి వ్యవసాయంలో ఉన్నత స్థాయి మోడల్స్‌గా పనిచేస్తాయని తెలియజేశారు. అనంతరం అగ్నిస్త్రం తయారీలో భాగంగా 2 కేజీల మిర్చి, 5కేజీల నీమ్ ఆకులు, 2కిలోల వెల్లుల్లి అలాగే 20 లీటర్ల గోమూత్రంతో తయారీచేశారు. ఈ అగ్నిస్త్రం కషాయంతో పంటలను ఆశించిన కీటకాలను నశింపజేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో అవార్డు ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ కె.ప్రసన్నకుమార్ దొర, ఎల్.హెచ్.కోఆర్డినేటర్ పి.నాగరాజు, సూపర్‌వైజర్ ఎం.వెంకటేశ్వర్లు, రైతులు బొజ్జా రాజు, ఇల్లా కృష్ణ, పర్సా సౌరి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన గుళ్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం అదే గ్రామానికి చెందిన అనగాని భానుచందర్ ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ అదుపుతప్పి డివైడర్ను ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమైంది. వెంటనే స్థానికులు 108వాహనంలో స్థానిక ఆసుపత్రి తరలించగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు వైద్యశాలకు తీసుకుని వెళ్లారు.

స్వగ్రామానికి సినీనటుడు శ్యాంసన్ చేయూత

విశాలాంధ్ర - నగరం : పేదలకు తన వంతు సాయంగా ఆదుకోవటంలోనే నిజమైన ఆనందం ఉందని అందుకే తాను పుట్టి పెరిగిన గ్రామానికి చెందిన పేదలకు బియ్యం, నూతన వస్త్రాలు అందజేస్తున్నట్లు సినీ నటుడు గుంటూరు శ్యాంసన్ అన్నారు.నగరం మండల పరిధిలోని బెల్లంవారిపాలెం ధారా సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పేదలకు బియ్యం, వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - మార్టూరు : పేదల కష్టాలను అర్థం చేసుకుంటూ, అవసర సమయంలో అండగా నిలిచే ప్రభుత్వం ఉందని మరోసారి నిరూపితమైందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలోని 67 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.36,85,956 విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రతి లబ్ధిదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ పరిస్థితులు తెలుసుకున్నారు. చికిత్స ఖర్చుల భారం వల్ల ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతగానోఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా పేదల గడపకు చేరాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందని, భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సహానిధి కార్యక్రమం ఒక మహాయజ్ఞం లాగా , పవిత్ర కార్యక్రమం లాగా జరుగుతుందన్నారు.24 గంటలు క్యాంపు కార్యాలయ సిబ్బంది పనిచేస్తుంది కాబట్టే అతి తక్కువ కాలంలో ఇది సాధ్యపడింది.2014 -19 మధ్య కాలంలో 8 కోట్ల వరకు సీఎం సహాయనిధి ఇచ్చాము. 2019-24 మధ్య వైసిపి ప్రభుత్వం నుంచి మన నియోజకవర్గంలో, రాష్ట్రంలో ఏ పేద వాడికి సహాయం జరగలేదన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో వారు 14 నెలల కాలంలోనే 12 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించినట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావులు ప్రసంగించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు వైద్య సేవలు, సీఎంఆర్ఎఫ్ అందించేలా పనిచేయడం ఎమ్మెల్యే ఏలూరి సేవా నిరతికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రా హ్మణ కార్పొరేషన్ చైర్మన్ కోడూరి శేష బ్రహ్మచారి,బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు రావిపాటి సీతయ్య, తాటి నాగేశ్వరరావు, నల్లపుని రంగయ్య చౌదరిలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై అంటరానితనం చూపిస్తే జైలు,జరిమానా

మునిసిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్

విశాలాంధ్ర - రేపల్లె : అగ్రకుల వ్యక్తులు ఎస్సీ, ఎస్టీలను అంటరానితనాన్ని ప్రోత్సహించినా, పాటించినా అలాంటి వారికి జైలు శిక్షతో పాటు జరిమానా ఉంటుందని సీనియర్ న్యాయవాది, రేపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఎస్సీ ఉద్యోగుల సేవా సంఘం రేపల్లె ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజ్ఞాన సదస్సులు ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఉద్యోగుల సేవ సంఘం అధ్యక్షుడు దర్శి భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఆర్టికల్ 16 (4) ఉద్యోగుల భర్తీలో ఎస్సీ,ఎస్టీలకు కల్పించే రిజర్వేషన్లను వివక్షంగా విభజించకూడదని, నీకోసం జరిగే పోరాటంలో నీవు పాల్గొనకపోతే నీ బానిసత్వానికి నీవే కారణం అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏనాడో వివరించారని అది దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు తెలివిగా ముందుకు సాగాలన్నారు. డాక్టర్ కత్తి పద్మారావు కారంచేడు, నీరుకొండ తదితర ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీలపై జరిగిన సంఘటనలతో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకుని వచ్చి దళితుల మనోభావాలను కించపరిచే అగ్రకులాల దుఃఖారానికి బలవుతున్న దళితుల మాన, ప్రాణాలను కాపాడటానికి డాక్టర్ కత్తి పద్మారావు చేసిన కృషి దళితులు మరువ రన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అవినీతిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అందించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా చదవాలని అందులోని అంశాలను పరిగణలోకి తీసుకొని ఆయన చూపిన మార్గంలో పయనిస్తే దళితుల అభివృద్ధి తధ్యమన్నారు. ఎస్సీ ఎస్టీలు విద్య, ఉద్యోగాలతోనే అభివృద్ధి చెందగలరని ఆయన ఆశాభవ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు, ఉపాధ్యాయులు అంబటి జాకోబ్, వైసిఎస్. కృపారావు,అంబటి ఫ్రాన్సిస్, గాలి సురేష్, ఆవుల సాంబశివరావు, విప్పర్ల రాజు, గద్దె రవీంద్ర, కొరివి రాంబాబు, తెనాలి చిన్న, బి. వెంకటేశ్వరరావు, మేకతోటి మోక్షానందం తదితరుల పాల్గొన్నారు.

శ్మశానవాటికకు దారిలేక అవస్థలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని అడవులదీవి గ్రామ పరిధిలోని భీమావారిపాలెం గ్రామంలో స్మశానవాటికకు వెళ్లే రహదారి పూర్తిగా దుర్భరంగా మారి గ్రామస్తుల పాలిట శాపంగా మారింది.కనీస మౌలిక వసతి అయిన రహదారి లేకపోవడం వల్ల మానవీయ విలువలను కుదిపేసే పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి.ఆదివారం అడవులదీవి (గ్రామ పోతురాజు) రేమాల వీరాస్వామి స్వర్గస్తులయ్యారు.ఆయన పార్థివదేహాన్ని స్మశానవాటికకు తరలించేందుకు సరైన దారి లేక గ్రామస్తులు నీళ్లలో నడుచుకుంటూ వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది.గ్రామం నుంచి స్మశానవాటిక వరకు ఉన్న మార్గం మొత్తం మట్టిలో మునిగి, నీటమునిగిన స్థితిలో ఉండటంతో మృతదేహాన్ని భుజాలపై మోసుకుంటూ నీళ్ల మధ్యగా నడవాల్సి వచ్చింది.ఈ హృదయవిదారక దృశ్యాలను చూసిన స్థానికులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.గత కొన్ని సంవత్సరాలుగా భీమావారిపాలెం గ్రామంలో ఇదే దుస్థితి కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మృతదేహాలను స్మశానవాటికకు తీసుకువెళ్లే ప్రతిసారి ఎదురవుతున్న ఈ అవమానకర పరిస్థితిపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి భీమావారిపాలెం స్మశాన వాటికకు తక్షణమే శాశ్వత రహదారి నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మత్తుతో ప్రాణాలకు ముప్పు

విశాలాంధ్ర - నగరం : డ్రగ్స్, ఆల్కాహాలు సేవించటం ప్రాణాలను ము ప్పు వాటిల్లుతుందని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని న్యూ అంబేద్కర్ నగర్ పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మద్యంపై ప్రజలకు అవగా హన కల్పిస్తూ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగం, వాటివల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, రవాణా లాంటి సమాచారం తెలిసిన వారు కంట్రోల్ రూం నెం.14405 లేక స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇనిస్పెక్టర్ నెం. 9490455599లకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ కర్రా కిషోర్, సచివాలయ, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధనుర్మాస ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నగరం : మండల పరిధిలోని జిల్లేపల్లి, నగరం- శ్రీగిరి పురంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి వార్లకు మార్గశిర మాస, ధనుర్మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకులు శానం సౌభా గ్యారావు మాట్లాడుతూ ధుర్మాసంలో స్వామివారికా ప్రత్యేక పూజలు, జనవరి 14న గోదా రంగనాయకస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించను న్నామ న్నారు. భజన సంకీర్తనలను పడమటపాలెం భజన భక్త సమాజం వారు నిర్వహించారు. జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు సత్సంగం నిర్వహించారు. భక్తులకు జిల్లేపల్లిలో చావా గోపాలరావు, నాగేశ్వరరావు, విజయ, ఆషారాణిలు సమకూర్చిన అన్నప్రసాదాన్ని అందజేశారు.

ఒక్కరోజు ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర - చినగంజాం : ప్రతినెలా ఒకటవ తేదీన అందజేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈనెల ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు చినగంజాం ఎంపీడీవో ధనలక్ష్మి తెలిపారు. జనవరి ఒకటవ తేదీన నూతన సంవత్సరం రావడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 31నే పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సిబ్బంది నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వచ్చి పెన్షన్ పంపిణీ చేస్తారన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను క్రమం తప్పకుండా ప్రభుత్వం అందజేస్తుందని అలానే ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ లబ్ధిదారులకు ఇస్తుండడంతో ప్రతి ఒక్కరూ కొత్త సంవత్సరం సందర్భంగా ప్రతి లబ్ధిదారు ఇంట్లో పండగ వాతావరణం నెలకొంటుందని వ్యక్తం చేశారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పి.సి.సి సెక్రటరీ గంటా అంజి బాబు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన గృహం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి బాపట్ల ప్రాంతం నుంచి ముఖ్యమంత్రిగా పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా ఎన్నికైన ఘనత బాపట్లకు దక్కుతుందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అనాడు నెహ్రూ ఎన్నో సేవల దించారని నెహ్రూ,రాజీవ్ గాంధీ నాయకత్వంలో ప్రజలకు ప్రజారంజయాకమైన పాలన అందించారని ఆయన తెలిపారు. దేశంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడం తమ లక్ష్యమని, అదిశగా తమంతా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తామని అంజిబాబు వెల్ల డించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డొనేపూడి దేవరాజు, చింతా బాబురావు, శీలం సాగర్ పాల్గొన్నారు.

నేడు పీజీఆర్ఎస్

విశాలాంధ్ర-చినగంజం : చినగంజాం మండల కార్యాలయంలో సోమవారం పీజీ ఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుందని తహసీల్దార్ జి. ప్రభాకర్‌రావు తెలిపారు. సమస్యలు ఉంటే అర్జీ ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

4న అఖిలభారత మహాసభలు

విశాలాంధ్ర - నగరం : 2026వ సంవత్సరం జనవరి 4వ తేదీ వరకు నిర్వహించే సిఐటీయు 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలంటూ మండల కేంద్రమైన నగరం వచ్చిన సిఐటియు జాత బృందానికి స్థానిక కార్మిక వర్గం స్వాగతం పలికారు.స్థానిక మెయిన్ సెంట ర్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ మాట్లాడుతూ జాతీయ మహాసభల్లో కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ప్రచార జాతాలో సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్, అంగన్ వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు కె. రత్నకుమారి, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కమిటీ సభ్యు రాలు సునంద, ముఠా యూనియన్ అధ్యక్షుడు గాలి మరియదాసు, భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడు ఎం.చంద్రరావు పాల్గొన్నారు.

ఎస్వీఆర్ఎం డిగ్రీ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

విశాలాంధ్ర - నగరం : ఐడియా జెన్ టెక్నాలజీస్ వెలగపూడి రామకృష్ణ మెమోరియల్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక నగరం ఎస్విఆర్ఎం డిగ్రీ కళాశాలలో ఈనెల 26వ తేదీన 7 కంపెనీలతో క్యాంపస్ రిక్రూమెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి తెలిపారు. ఈ నియామక కార్యక్రమంలో సుమారు 200 మంది హాజరు కాగా అందులో 67 మంది ఆఫీస్ లెటర్స్ అందుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ వెల్లడించారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ లో మొదలగు 7 ప్రముఖ కంపెనీలు పాల్గొన్నట్లు ఆఫీస్ సూపర్నెంట్ అమరేష్ రెడ్డి మరియు కళాశాల ప్లేస్మెట్ సెల్ సభ్యులు తెలియజేశారు. సెలెక్ట్ అయిన వారిలో 44 మంది విద్యార్థులను టాటా ఎలక్ట్రానిక్స్ హెరీసూర్ కు సెలెక్ట్ అవడం అభినందనీయమని బుచ్చయ్య చౌదరి తెలిపారు.

చిన్నారులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర - చినగంజం : పిల్లలు కల్ల కపట మెరుగని కరుణామయులు దైవ సమానులైన పిల్లలని ం అంబేద్కర్ నగర్‌కు చెందిన బడుగు దావీదు మరియమ్మల కుమారుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ బడుగు మహేష్ ఆయన సతీమణి ఝాన్సీరాణిలు అన్నారు. క్రిస్మస్ క్యారల్స్‌లో మంచును సైతం లెక్కచేయక తెల్లవారుజామున 4 గంటల నుండి 6 గంటల వరకు డిసెంబర్ 1 తేదీ నుండి 25 రోజులపాటు ప్రతిరోజు, దేవుని శాంతి ర్యాలీలో పాల్గొన్నరు. 170 మంది చిన్నారులకు, యువతి యువ కులకు 10వేల రూపాయల బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్యారల్స్ నిర్వాకుడు మేకల మేషక్ బాబు, అంబేద్కర్ నగర్ యువత పాల్గొన్నారు.

వాహనదారులకు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రోడ్లపై మైనర్లకు వాహనాలు ఇచ్చిన, సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన భారీ జరిమానాలు విధించబడతాయని ఎస్ఐ టి అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక ఐలాండ్ సెంటర్లో వాహనాలను ఆపి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నుండి జాతీయ రహదారి ఉండటం చేత రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ఇష్టాను రీతిన అడ్డగోలుగా తిరిగేవారే ఈ ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. రానున్న నూతన సంవత్సర వేడుకల పేరుతో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన జరిమానాలతో పాటు శిక్ష కూడా పడే అవకాశం ఉంది కనుక ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అంబేద్కర్‌నగర్‌లో ఆటలపోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - చినగంజాం : క్రిస్మస్ నూతన సంవత్సరం సందర్భంగా చినగంజాం అంబేద్కర్ నగర్లోని పెద్ద చర్చి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు, చిన్నారులకు పరుగు పందాలు, లెమన్ అండ్ స్పూన్ ఆటలు, మ్యూజికల్ చైర్స్ పోటీలు, యువకులకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రికెట్ పోటీలను పొన్నూరు ఎక్సైజ్ శాఖ సీఐ మేడికొండ రమేష్ బాబు, ఆయన సతీమణి వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణతో కలసి రిబ్బన్ కట్ చేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. చిన్న పిల్లల ఆటల పోటీలను నెల్లూరు సెంట్రల్ ఎక్సైజ్ శాఖ సూపర్నెంట్ మేడికొండ సూరిబాబు ప్రారంభించారు. యువకులకు వాలీబాల్ టోర్నమెంట్ ను పాఠశాల రికార్డు అసిస్టెంట్ మేడికొండ కుమార్ ప్రారంభించారు. ఈ క్రీడలు ఉద్యోగుల సంఘం సభ్యులు గుంటూరు వినయ్ పర్యవేక్షణలో ప్రారంభమయ్యాయి.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - కొల్లూరు : ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని మైనేని మురళీకృష్ణ తెలిపారు. ఆదివారం స్వాతి న్యూరో సైకియాట్రిక్ తెనాలి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని కొల్లూరు ఎంప్లాయిస్ రిక్రియేషన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని మైనేని మురళీకృష్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్య పరీక్షలు చేయించుకోలేనటువంటి వారికి ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పేద ప్రజల కోసం ఇలాంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం అభినందనీయం అన్నారు వైద్య శిబిరాన్ని నిర్వహించిన స్వాతి న్యూరో సైక్రియాట్రిక్ క్లినిక్ వారిని అభినందించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో షుగర్ పరీక్షలు, బిపి ,నరముల పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు అయినంపూడి శరత్ బాబు, డాక్టర్ యనమల సాయి సుధీర్ మానసిక మరియు నరముల వైద్య నిపుణులు చందు సునీల్ కుమార్ ఆయుర్వేదిక్ ఫిజీషియన్, పెద్దపూడి నాగరాజు,దావులూరి ఏడుకొండలు ఈమని మణికంత, గాదె చంటి ఈమని పవన్ కుమార్, ఎడ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్ర వేడుకల్లో తాండ్ర

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని కాపు కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ముప్పిరి రాజశేఖర్ బాబు మనుమరాలు సమంత ఆనంద్ మనవడు సియాన్ ఆనంద్‌ల నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో ఎంపీటీసీ సభ్యులు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీనియర్ నాయకులు సుంకర శేషగిరిరావు, జ్యోతి స్టూడియో అధినేత కె కృష్ణ మోహన్, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర గవర్నర్ బాపట్ల పర్యటన

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం ఆదివారం బాపట్ల వచ్చారు. గోల్డెన్ సాండ్స్ రిసార్ట్స్‌కు చేరుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు జాయింట్ కలెక్టర్ భావన, బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు,బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, డి యం హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, డిఎస్పీలు రామాంజనేయులు, జగదీష్ నాయక్, తహశీల్దార్ షేక్ సలీమ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి డోలా

విశాలాంధ్ర - పొదిలి : స్థానిక పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో మృతిని కుటుంబాలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల వీరాంజనేయ స్వామి ఆదివారం పరామర్శించారు. వివరాల్లోకి వెళ్తే మర్రిపూడి మండలం తంగెళ్ల గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డేవిడ్ కుటుంబ సభ్యులను మంత్రి డోలా వీరాంజనేయస్వామి పరామర్శించారు. అలాగే గాయలైన గుల్లసముద్రం గ్రామానికి చెందిన కొల్లా నాగార్జున నిన్న హైదరాబాదులో మృతి చెందడంతో పోస్ట్ మార్టం కోసం పొదిలి వైద్యశాలకు తరలించిన మృతుని కుటుంబ సభ్యులను కూడా పరామర్శించడం జరిగింది. మృతి చెందిన రెండు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. స్వామితో పాటు, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా

విశాలాంధ్ర-తాడేపల్లి : గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి బాలికలను రక్షించే ఉద్దేశంతో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో ఉచితంగా హెచ్‌పీవీ టీకాలు వేయనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు శెట్టి రామకృష్ణ తెలిపారు. వడ్డేశ్వరం దీపక ప్రాంగణంలో బ్రౌచర్ ఆవిష్కరించారు. వివరాలకు 9948074365, 9703934444, 9032331199, 8466812222లలో సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి పాస్ట్ ప్రెసిడెంట్ మున్నంగి వివేకానంద రెడ్డి, ప్రెసిడెంట్ ఎలక్ట్ కొత్రగడ్డ శివన్నారాయణ, బోర్డు సభ్యులు శెట్టి కేశవ రావు, పలగాని శ్రీకాంత్, ఉండేల చంద్ర ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్డరోడ్డుకో... అన్నక్యాంటీన్ ఏర్పాటు చేయండి..!

విశాలాంధ్ర-సంతమాగులూరు : అన్న క్యాంటీన్... పేదలకు, పట్టణాలకు వివిధ పని మీద వలస వచ్చే కూలీలు, ప్రయాణికులు, సగటు జనాభాకు అతి చౌక ధరకు నాణ్యమైన భోజనం, అల్పాహారం అందించే బృహత్తర పథకం. ఈ పథకాన్ని 2018 జులై 11న సీఎం చంద్రబాబు విజయవాడలో తొలిసారిగా అన్న క్యాంటీన్ ప్రారంభించారు. తర్వాత వైసీపీ ప్రభుత్వ హయాంలో క్యాంటీన్లు మూతపడ్డాయి. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024 ఆగస్టు15న 205 క్యాంటీన్లను తిరిగి పునఃప్రారంభం చేశారు. తాజాగా వీటిని గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని ఉద్దేశించి, మండల కేంద్రాల్లో నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 70 కొత్త క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తోంది. అది కూడా 2026 జనవరి మొదటి వారంలో భవన నిర్మాణాలు పూర్తి చేసి, సంక్రాంతి నాటికి ప్రారంభించాలన్న యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా నిత్యం జనాభాతో రద్దీగా ఉండేసంతమాగులూరు మండలం అడ్డరోడ్డు (పుట్టావారిపాలెం) జంక్షన్ లోనూ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రజలు, కోరుతున్నారు.

- ఈ జంక్షన్ లోనే ఎందుకు అంటే..

ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటీన్లు మండల కేంద్రాలకు కేటాయించనున్నారు. అయితే సంతమాగులూరు మండలం అయినప్పటికీ.. అడ్డరోడ్డు జంక్షన్ అన్ని విధాలా ఆమోగ్యమైనది. ఈ జంక్షన్ అమరావతి-అనంతపురం, హైదరాబాద్-చెన్నై జాతీయ రహదారులను అనుసంధానం చేసే నాలుగు రోడ్ల కూడలి. నిత్యం వందలాది వాహనాలు, ప్రయాణికులు ఈ జంక్షన్ మీదుగా ప్రయాణం సాగిస్తుంటారు. ఈ కూడలిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే ప్రయాణికులు, చోదకులకు ఆకలిదప్పులు తీర్చినవారు అవుతారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

- తొలి దశలో కేటాయించిన జిల్లాలు ఇవే...

నూతనంగా ప్రకటించిన 70 అన్న క్యాంటీన్లను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న జిల్లాలు వరుసగా.. చిత్తూరు-7, గుంటూరు-5, శ్రీకాకుళం-5, తూర్పుగోదావరి, ఏలూరు, కర్నూలు, ప్రకాశం జిల్లాలకు 4 చొప్పున మంజూరు చేసినట్లు సమాచారం. అలాగే విజయనగరం, అనంతపురం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, నెల్లూరు, అన్నమయ్య జిల్లాలకు 3 చొప్పున, కాకినాడ, తిరుపతికి 2, పార్వతీపురం మన్యం, పల్నాడు, ఎన్టీఆర్, శ్రీసత్యసాయి, నంద్యాల, కడపజిల్లాలకు ఒక్కో అన్న క్యాంటీన్ ఏర్పాటు కానున్నాయి.

- బాపట్లకు మొండిచేయి..

నూతనంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటీన్లను బాపట్ల జిల్లాకు ఒకటి కూడా కేటాయించక పోవడం గమనార్హం. అయితే ఈ జిల్లాలోని రేపల్లె, బాపట్ల, చీరాల, అద్దంకి పట్టణాల్లో అన్న క్యాంటీన్లు కొనసాగుతున్నాయి.

- మంత్రి గొట్టిపాటి చొరవ చూపాలి...

గ్రామీణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటులో భాగంగా బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం పరిధిలోని అడ్డరోడ్డు వద్ద క్యాంటీన్ ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

ఇథనాల్ బయోఫ్యూయల్ కర్మాగారం ప్రారంభం

విశాలాంధ్ర - కొరిశపాడు : భారతదేశ మార్కెట్‌లో బయో ఫ్యూయల్ ను దిగుమతి చేసుకునే సందర్భంలో ఎక్కువ ధరలతో భారతదేశ ఆర్థిక వనరులు దిగజారి పోతున్న పరిస్థితులలో స్వదేశీ బయో ఫ్యూయల్ ఉత్పత్తులతో ఎంతో ఘనంగా లాభపడవచ్చని బలమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పరచుకోవచ్చని శర్వాణి బయో ఫ్యూయల్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి గోపాల్ రెడ్డి తెలిపారు.భారత ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు విలువైన ఇంధనాన్ని విదేశాల నుండి దిగుమతి చేసుకున్న తరుణంలో విధానాలను అత్యధికంగా ఉత్పత్తి చేసి పెట్రోల్ డీజిల్ లో కలపడం ద్వారా విదేశీ మార్గద్రవ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని ఎందల దిగుమతులను తగ్గించుకోవచ్చని తెలిపారు ఉత్పత్తి ద్వారా మొక్కజొన్న వరి పండించే రైతుల పంటలకు లాభసాటి ధరలు లభ్యమవుతాయని వివరించారు సర్వాన్ని బయోపియల్ మొక్కజొన్న బియ్యపు నూకతో ఎకనాలను తయారు చేస్తామని 297 కోట్ల పెట్టుబడితో 14 ఎకరాల విస్తీర్ణంలో ఫ్యాక్టరీని నిర్మించామని ప్రత్యక్షంగా 300 మందికి పరోక్షంగా 1000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు మన ప్రాంత పరిశ్రమకు అభివృద్ధిలో ఒక మైలురాయిని పర్యావరణహితమైన ఇంధన ఉత్పత్తి దిశగా మనం చేస్తున్న పెద్ద ముందడుగు అని తెలిపారు. 600 నుండి 700 కోట్ల వార్షికోత్సవం ఉంటుందన్నారు.పెట్రోల్ డీజిల్‌లో కలిపి వాడడం ద్వారా వాతావరణ కాలుష్యం తగ్గటంతో పాటు వేలాది కోట్ల రూపాయల విదేశీ మార్గ ద్రవ్యాన్ని ఆదా చేయడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా గత ఐదు సంవత్సరాలలో 736 లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్ కాలుష్యాన్ని తగ్గించడం అయ్యిందన్నారు.ఇది దాదాపు 30 కోట్ల మొక్కలు నాటితే వచ్చే ప్రయోజనంతో సమానమైనదని వివరించారు. పెట్రోల్ వాడడం వలన వాహనాల ఇంజన్ పనితీరులో గొప్ప మార్పు వస్తుంది అన్నారు. భారత ప్రభుత్వం 2025 - 26 నాటికి పెట్రోల్ 20 శాతం ఇంధనాలు కలపాలని లక్ష్యంతో కృషి చేస్తుందన్నారు. మన జిల్లా అభివృద్ధికి ఎంతగానో ఈ ఫ్యాక్టరీ తోడ్పడుతుందని తెలిపారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మార్చగలరని, వరి మొక్కజొన్నలకు గిట్టుబాటు ధర లభిస్తుందనీ అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కె ప్రభాకర్ రెడ్డి, కెనరా బ్యాంక్ ఏజీఎం లు, అనుపమ, ఆనంద్ పరిసర ప్రాంత రైతులు ప్రజలు పాల్గొన్నారు.

సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఈదర

విశాలాంధ్ర-పాముూరు : ఒంగోలు మాజీ ఎమ్మెల్యే, ప్రకాశం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు ఒంగోలు నుండి సిఎస్ పురం మండలం డి.జి.పేట వెళుతూ మార్గమధ్యంలో పామూరులో సెయింట్ మార్క్స్ ఉన్నత పాఠశాల అధినేత యం. జయకుమార్‌ను పలకరించడానికి పాఠశాలకు రావడం జరిగింది. ఆయన నిర్వహిస్తున్నటువంటి ఎన్టీఆర్ కళాపరిషత్ కు సంబంధించిన జ్ఞాపకాలను హరిబాబు, జయకుమార్ లు గుర్తు చేసుకున్నారు. 2007లో జిల్లాస్థాయిలో జరిగిన కళా పరిషత్ ప్రతిభ పరీక్ష(టాలెంట్ టెస్ట్)లో ప్రథమ ర్యాంకు సాధించిన సెయింట్ మార్క్స్ విద్యార్థిని జీ.వీ. హేమ సుధ గురించి వాకబు చేశారు. ఈ విద్యార్థిని గురించి

ఆయన మాట్లాడుతూ తనలో ఉన్నటువంటి ఆత్మస్థైర్యం, ధృడసంకల్పం ఆ పరీక్ష రాసిన తదనంతరమే తాను గమనించానని చెప్పారు. మరి ఈరోజు ఆ విద్యార్థిని మెడిసిన్, పీ.జీ పూర్తి చేసుకుని పామూరు ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రస్తుతం హైదరాబాదులో ట్రైనింగ్ లో ఉన్నారని తెలుసుకొని సంతోషించారు. 2007 నుంచి 2019 వరకు ప్రతి సంవత్సరం జరిగిన ఎన్టీఆర్ కళా పరిషత్ ఉత్సవాలలో సెయింట్ మార్క్స్ స్కూలు విద్యార్థులు వివిధ రంగాలలో సాధించినమెమెంటోలను ఆఫీసు నందు చూసి ఆయన మురిసిపోయారు. ఈ స్కూలు విద్యార్థులు విద్యలోనే కాదు కల్చరల్ ప్రోగ్రామ్స్ లలో కూడా దిట్టని కొనియాడారు. ఒకప్పుడు పామూరు మారుమూల ప్రాంతమైనప్పటికీ మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి దేశ విదేశాలలో ఒక ఉన్నత స్థాయిలో విద్యార్థులను నిలిపిన సెయింట్ మార్క్స్ మేనేజ్మెంట్,ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. కొంత విరామం తరువాత గత సంవత్సరం నుండి యధావిధిగా జనవరి 18 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఎన్టీఆర్ కళా పరిషత్ ఉత్సవాలను యధావిధిగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

కేంద్ర మంత్రిని కలిసిన అశోక్ కుమార్

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని గ్రామానికి చెందిన గత 20 సంవత్సరాలుగా ఐరోపాలో స్థిరపడిన ఎన్నారై కుటుంబం, బండారు అశోక్ కుమార్, జయలక్ష్మి ఆదివారం కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను కుంచనపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. దేశానికి, గుంటూరు నియోజకవర్గానికి ఆయన చేసిన అంకితమైన సేవకు, వేగవంతమైన అభివృద్ధికి అభినందనలు తెలిపారు. అశోక్‌కు ఐరోపా, యూఎస్ఏ నుంచి ఏఐ, లాట్, బ్లాక్‌చెయిన్, క్వాంటం, డిజిటల్ వంటి అధునాతన సాంకేతికతలలో విస్తృతమైన అనుభవం ఉంది. జయలక్ష్మికి రెడ్‌క్రాస్ ఐరోపాలో విస్తారమైన అనుభవం ఉంది. వారి సామాజిక సేవా లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేలాది మంది కొత్త గ్రాడ్యుయేట్ సిబ్బంది తమ జీవితంలో స్థిరపడటానికి సహాయం చేయాలని వారు నిర్ణయించుకున్నారు. తండ్రి బండారు సుబ్బారావు(పెదకాకాని) పేరు మీద, ఈ దంపతులు కొత్తగా గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులను, మహిళలను అవకాశాలను కనుగొనడానికి సాధికారత కల్పించే దిశగా తమ సమయాన్ని, డబ్బును వెచ్చించాలని నిర్ణయించుకున్నారు. దానిని సాధించడానికి, లక్షలాది మంది కొత్త గ్రాడ్యుయేట్లు తమ కెరీర్‌లలో స్థిరపడటానికి మార్గనిర్దేశం చేయడానికి నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించడం గురించి ఈ ఎన్నారై దంపతులు కేంద్ర మంత్రితో చర్చించారు. సరైన సలహా, మద్దతు ఇస్తే, చాలా మంది కొత్త గ్రాడ్యుయేట్లు తమ కెరీర్‌లు, జీవితంపై దృష్టి సారించి స్థిరపడగలరని, తద్వారా సమాజాన్ని అభివృద్ధి చేయగలరని అశోక్ నమ్ముతున్నారు. ఈ నైపుణ్యాభివృద్ధి కేంద్రం సాయిబాబా ఆలయ ప్రాంగణంలో(ఆలయం వెనుక వైపు భవనం) ఇతర సామాజిక సేవలు, ప్రతి గురువారం అన్నదానం వంటి వాటితో పాటుగా ఏర్పాటు చేయబడుతుంది. ట్రస్ట్ సేవలు, అశోక్, స్వర్గీయ సుబ్బారావు ఆలోచనలకు అనుగుణంగా, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన యువ కొత్త గ్రాడ్యుయేట్‌లకు సరైన సహాయం అందించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వ్యక్తులు, కొత్త గ్రాడ్యుయేట్‌లు ఈ కాంటాక్ట్ నంబర్ 07842793787లో బండారు అశోక్‌ను సంప్రదించవచ్చునని తెలిపారు.

'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్‌తో పోలీస్ సేవలు

గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సులభంగా పోలీస్ సేవలు పొందవచ్చని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సులభమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్' కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లో వాట్సాప్ ద్వారా నేరుగా పోలీస్ సేవలను పొందే అవకాశం కల్పించబడిందని, పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే అనేక సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు.

అందుబాటులో ఉన్న ముఖ్య సేవలు:

మన మిత్ర వాట్సాప్ గవర్నెర్స్ ద్వారా ఎఫ్ఐఆర్ పొందవచ్చని, ఎఫ్ఐఆర్ స్థితిగతులు తెలుసుకోవచ్చని, ఈ-చలాన్ వివరాలు తెలుసుకోవచ్చని, చలానాలు కట్టుకోవచ్చన్నారు. ప్రజలు వాట్సాప్ నెంబర్ 95523 00009కు 'హాయ్' అని పంపడం ద్వారా మన మిత్ర సేవలను ప్రారంభించి, అవసరమైన పోలీస్ సేవలను సులభంగా పొందవచ్చని వెల్లడించారు.

ఈ డిజిటల్ గవర్నెన్స్ విధానం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువవుతుందని, సేవలలో వేగం, పారదర్శకత, నమ్మకం పెరుగుతున్నాయని, ప్రతిఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఎఫ్ఐఆర్ డౌన్‌లోడ్ చేసుకునే విధానం:

ఫిర్యాదుదారు 95523 00009 నెంబర్‌ను తన మొబైల్‌లో సేవ్ చేసి 'హాయ్' అని సందేశం పంపాలని, అనంతరం వాట్సాప్‌కు వచ్చినటువంటి లింకు ద్వారా పోలీసు సేవలను ఎంపిక చేసుకుని పోలీస్ సర్వీసెస్-డౌన్‌లోడ్ ఎఫ్ఐఆర్‌ను ఎంచుకోవాలన్నారు.

అవసరమైన వివరాలను(జిల్లా, పోలీస్ స్టేషన్, ఎఫ్ఐఆర్ నెంబర్, సంవత్సరం) నమోదు చేసిన వెంటనే, వాట్సాప్ ద్వారానే ఎఫ్ఐఆర్ కాపీని తక్షణమే డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

కాంగ్రెస్ హయంలోనే దేశం సుభిక్షం

విశాలాంధ్ర-వట్టిచెరుకూరు : దేశం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ ఆదివారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి మూల కాంగ్రెస్ పార్టీ జ్ఞాపకాలు ఉన్నాయని, కాంగ్రెస్ అంటే భారతదేశం... భారతదేశం అంటే కాంగ్రెస్ అని అన్నారు. వచ్చే ఆవిర్భావ దినోత్సవం నాటికి జిల్లా పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మహనీయుల విగ్రహాలకు మరమత్తులు చేయించి రంగులు వేయించి, గ్రామగ్రామానా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేస్తామన్నారు. దీనికోసం జిల్లా పార్టీ ఏడుగురు సభ్యులతో కమిటీని త్వరలో నియమిస్తామని విజయ్ తెలిపారు. మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, బిక్కా సునీల్, రాచ కొండ జాన్ బాబు, గద్దం పాల్ విజయ్ కుమార్, బొట్ల బ్రహ్మయ్య, పరిశుద్ధరావు, గొన్య తదితరులు పాల్గొన్నారు.

31న పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న యన్‌టిఆర్ భరోసా పింఛన్లు డిశంబర్ 31న పంపిణీ చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 జనవరి 1 వ తేదీ (నూతన సంవత్సరం కారణంగా) 2026 జనవరి 1న పంపిణీ చేయవలసిన పెన్షన్లును ఈ నెల 31 న బుధవారం ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. బాపట్ల జిల్లాలో జనవరి 2026 నెలలో 2,25,485 మందికి వివిధ రకాల పొందుతున్న పింఛన్‌దారులకు రూ.96.57 కోట్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ నెల 30న సచివాలయ సిబ్బంది బ్యాంకుల నుండి నగదు డ్రా చేసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ నెల 31న వంద శాతం పింఛన్లు పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అనివార్య కారణంల చేత 31న తీసుకోని వారికి 2వ తేదీ న పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

షేక్ ఖాదర్ భాషాకి నివాళులు

విశాలాంధ్ర - పొదిలి : పొదిలి రిటైర్డ్ ఎల్ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ భాషా ఆదివారం బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. మృతదేహానికి పొదిలి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ బాదుల్లా, ప్రధాన కార్యదర్శి షేక్ మదార్ వలి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కె ఎలమందరెడ్డి, దాసరి గురుస్వామి, కే జే మోహన్‌రావు డివి సుబ్బారావు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.

టీడీపీ కార్యకర్తలను కుటుంబాలకు మంత్రి పరామర్శ

విశాలాంధ్ర-మర్రిపూడి : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి కార్యకర్తల మృతదేహాలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను మంత్రి డా.డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి ఆదివారం పరామర్శించారు. మర్రిపూడి మండలం తంగెళ్లకు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు జడ డేవిడ్, మాతంగి రాకేష్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సంఘటన విషయం తెలియడంతో తంగేళ్ళ గ్రామం విచ్చేసి మృతదేహాలకు నివాళులర్పించి వారికుటుంబ సభ్యులను పరామర్శించి జడ డేవిడ్, మాతంగి రాజేష్ ల మృతి బాధాకరమని వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. అనంతరం గుండ్ల సముద్రంలో మరో కార్యకర్త కోల్లా నాగార్జున మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాప ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం ఇందిరా గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో పార్టీ జండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పేదల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. భారత దేశ స్వతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాం నుంచి అమలవుతున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కుట్రపూరితంగా బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి జీ రామ్ జీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చే యత్నం దేశ ప్రజాస్వామ్య, రాజ్యాంగ, పౌర హక్కులకు తీవ్ర ముప్పు పొంచి ఉందని అన్నారు. బీజేపీ కుట్రలను భగ్నం చేసి ఉపాధి చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామనాదం పూర్ణ చంద్రరరావు, రేమిడిశెట్టి హనుమంతరావు, షేక్ మున్ని, కోప్పుకుల కృష్ణ చౌదరి, పఠాన్ సుభాని, దర్శనపు శ్యామ్యూల్, షేక్ జల్సా, బుల్లా సమర్పణ కుమార్, షేక్ జెల్సి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన సావిత్రి

విశాలాంధ్ర-తాడేపల్లి : తెలుగు, తమిళ సినిమా నటి, దర్శకురాలు, అభిమానుల చేత మహానటిగా గొప్ప కీర్తిని పొందిన సావిత్రి వర్ధంతి సందర్భంగా శనివారం రాత్రి తాడేపల్లి బైపాస్ రోడ్డులోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో సావిత్రి సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు నల్లిబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅధితిగా పాల్గొన్న రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ అలనాటి అందాల సినీ తార సావిత్రిని తెలుగు వారితో పాటు తమిళనాడు, ఎంతో ప్రేమతో, గౌరవంతో ఆదరించారని అన్నారు. సావిత్రి తన నటనా కౌశల్యం, మంచి మనసుతో తెలుగువారి గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని అన్నారు. ముమ్మిడి సత్యనారాయణ, అరవపల్లి శ్రీనివాసరావు, టంకశాల ఈశ్వర్ నాయుడు, కుటుంబ సభ్యులు దావులూరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.